# పేరు మీరే పెట్టండి

**అనేక పత్రికలు, నవలలు చదివే మీలోని ఊహాశక్తిని ఉపయోగించండి. ఈ కింది కథ చదివి దానికి ఏ పేరు పెడితే బావుంటుందో ఊహించి కింది బాక్సులో మీరే రాయండి.**

"టక్... టక్ !" మనే చప్పుడు నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ వినవచ్చింది.

శ్రీవారి కొరకు ఎదురుచూస్తున్న సంకీర్తన చదువుతున్న పుస్తకం అక్కడ పెట్టి వెళ్ళి తలుపులు తెరిచింది. విసురుగా లోపలికి దూసుకువచ్చారిద్దరు. నల్లగా, కండలు తిరిగిన శరీరంతో మోటుగా ఉన్నారు. "ఎవరు కావాలి ?" భయంగా అడిగింది.

"నువ్వే !" భయంకరంగా నవ్వుతూ, ఆమె అరవకుండా నోట్లో గుడ్డలు కుక్కి, చేతులు వెనక్కి విరిచి బయటకు లాక్కొచ్చాడొకడు. బయట ఉన్న టాక్సీలో డ్రైవింగ్ ముందు కూర్చున్నాడు మరొకడు. మొదటతను సంకీర్తన చేతులలాగే పట్టుకుని, మరొకచేత్తో టాక్సీ తలుపులు తీసాడు, ఆమెను లోపలికి తోయడానికి. అదే అవకాశమనుకొని గాట్టుపడేట్టు అతనిచేతిని కొరికి రోడ్డుకి అడ్డంగా పరుగెత్తింది సంకీర్తన. వెంటపడ్డారిద్దరూ.

సమయం సరిగ్గా రాత్రి పదకొండవుతోంది. వాళ్ళిద్దరూ వెంబడిస్తుండగా భయంతో, అలా అరగంటదాకా పరుగెట్టి... పరుగెట్టి ఊపిరి తీసుకోవడానికి ఒకే ఒక సెకను ఓ చెట్టుకింద ఆగింది.

అంతే ! రెండు బలమైన చేతులు ఆమె భుజాలమీద పడ్డాయి. ఆలస్యం చేయకుండా చీర లాగి అవతల పడేసారు వాళ్ళు. కెవ్వుమని అరిచింది సంకీర్తన. వికటాట్టహాసం చేసారిద్దరు. మళ్ళీ నోట్లో గుడ్డలుకుక్కారు.

ఒకడు ఎత్తుపల్లాల్ని ముద్దు పెట్టుకుంటుంటే, మరొకడు బొడ్డుమీద ముద్దాడి జాకెట్ ని పీలికలుగా చింపేసాడు. దురదృష్టంకొద్దీ ఆరోజు బ్రా కూడా వేసుకోలేదు సంకీర్తన. అందుకే బయటపడ్డ వక్షాల్ని చేతుల్తో కప్పేసుకుంది. రెండుచేతుల్తో అదిమిపట్టి క్రింది పెదవిని కొరికాడొకడు. మరొకడు ఆమె సన్నని నడుంపై, బలమైన చేతుల్ని వేసి బలంకొద్దీ లోపలి లంగాని లాగబోయాడు... !

తర్వాతేముంది కరెంటు పోయింది. ఆతృతగా సినిమా చూస్తున్న ప్రేక్షకులు చిరాగ్గా తలలు వాల్చేసారు వెనక్కి.

**\- ఎనుగంటి వేణుగోపాల్**

(జగిత్యాల)

*స్రవంతి నెం: 16లో ఈశీర్షికలో ప్రచురించిన కథకి రచయిత శ్రీ యం. కె. వి. సీతారామ్ పెట్టిన పేరు : సెలక్షన్*

*ఈ వారం ఈ శీర్షికలో కథల ఎన్నికల గెస్ట్ ఎడిటర్ :*

*శ్రీ వారాల కృష్ణమూర్తి*



"సాహిత్యానికి ఓ ప్రయోజనం ఉండి తీరాలనే వాదం నాది. అయినా ఆ దృష్టిని పక్కకి మరల్చి, రాయాలనే తపన, ఉత్సాహం ఉన్న కొత్త రచయితల కలాల్లోని ఆవేశాన్ని బేరీజు వేసే ప్రయత్నం చేశాను. కొన్ని వందల కథల్లో ఎవరికీ అన్యాయం జరక్కూడదని మూడుసార్లు పరిశీలించి 'పోలిక', 'అస్పృశహస్తం' ఈ రెంటిని ఎంపిక చేశాను. నా ఈ ఎన్నిక ఎటువంటిదో మీరే చెప్పాలి"

"నాగురించి ఏంచెప్పుకోగలను ? నన్ను రచయితగా తీర్చినది శ్రీ శీలావీర్రాజుగారినీ, నచ్చిన కవి శ్రీశ్రీ అనీ, అభిమానకథకులు శ్రీ కారా, రావిశాస్త్రిగార్లనీ తప్ప !" ఇదీ, అరవై కథలు మూడునవలలు, ఓ ఆరడజను నాటికలు పైగా రాసి ఎన్నో బహుమతుల్ని గెల్చుకున్న రచయిత, నటుడు శ్రీ వారాల కృష్ణమూర్తివెలిబుచ్చిన అభిప్రాయం.

ఇక కథాస్వాదన కానీయండి మరి!!

# పోలిక

పెళ్ళయిన కొత్తలోనే భర్తనుకోల్పోయి, చిన్న వయసులోనే వైధవ్యానికి గురయిన వదిన పట్ల మధుకు వల్లమాలిన జాలి, అభిమానమూను. అదీకాక అన్నయ్యను ఆమె ఎంతగా ఆరాధించిందో అతనికి బాగా తెలుసు. అందుకనే మళ్ళీ పెళ్ళిచేసుకోకుండా, కనీసం పుట్టింటికయినా పోకుండా వయసుచిన్నదే అయినా ఇంటి బాధ్యతలు పంచుకుంటూ ఉండిపోయింది. ఆమెనే కన్నతల్లిలా చూసుకుంటున్నాడు మధు.

కాని ఈ మధ్య వదిన ఎందుకో తనను తప్పించుకు తిరుగుతున్నట్లు అన్పించింది అతనికి భార్యా, పిల్లలు ఉన్నాసరే "వదినమ్మా", అంటూ ఆమె సమక్షంలోనే చాలాసేపు గడుపుతాడు. అలాంటి వదినమ్మ ముభావంగా ఉండ దానికి కారణం ఏమిటా అని ఆలోచిస్తూ సతమతమౌతున్నాడు మధు.

ఇటు అతని వదిన పరిస్థితి అలాగే ఉంది. మొదట్లో సరిపెట్టుకుందికాని, ఈ మూడేళ్ళలోనే ఎంత ఎదుగుదల. మధు అచ్చం అన్న పోలికే, మాటతీరు, ప్రవర్తన అన్నింటిలోనూ అనుక్షణం ఆయననే గుర్తుచేస్తూ, అనుక్షణం గౌరవంతో "వదినమ్మా" అంటూ తన సమక్షాన్ని కోరుకునే మధును తట్టుకోలేకపోతుందామె. ఇంత చిన్నవయసులో ఇన్నాళ్ళు కోరికలను తట్టుకుని రావడం కష్టమే. మధు తనకు తెలియకుండానే ఆమెలో కలిగిస్తున్న సంచలనాన్ని "బాబూ" అని పిలిచిన నోటితో ఎలా చెప్పగలదు. తను 'వెళ్ళిపోతానంటే' ఇంటిలోని ఏ ఒక్కరూ ఒప్పుకోవడంలేదు. అందుకనే ఆడపడుచుకు 'ఉత్తరం రాసింది'- వచ్చి నన్ను తీసుకుపో' అని. తానిక్కడనుండి తొలగిపోవడంకోసం తన 'బాబు' పై "నింద" వేసింది. మధు ఎంత బాధపడ్డాసరే తప్పదు. మధు అక్క వచ్చేది రేపే. తెలారింది. ఆలోచనలతో మధు ఆ రాత్రి నిద్రపోనేలేదు.

"తల్లిలాంటి వదినపై చేయి వేసుకోవడానికి నీకు మనసెలా ఒప్పిందిరా-మూర్ఖుడా" అన్న అక్కమాటలతో ఆలోచిస్తున్న మధు ఈ లోకంలోకి వచ్చాడు. అసలే బాధతో కుమిలిపోతూ ఉంటే ఇంతలో ఇదొక నిందా ? వదిన నాకు అమ్మ. నా తల్లిని నేను కాదతానా అతడింకా ఆశ్చర్యం నుంచి తేరుకోకముందే అతని అక్క "ఇంత జరిగాక వదినను ఇక్కడ ఉంచదలచుకోలేదు. నువ్వేమనుకున్నాసరే, వదినను నాతో తీసుకువెళ్తున్నాను" ఇలా చెప్పడమేమిటి, వచ్చినంత వేగంగానూ వదినతో అదృశ్యమయిందామె

విలవిలలాడుతున్న మనసుతో కళ్ళు వత్తుకుంటూ ఇల్లుదాటిన వదినను, మొద్దుబారిన మనసుతో అతడు గమనించలేదు. వదిన వేసిన నిందతో రెక్కలుతెగిన పక్షిలా గింజుకుంటున్న

స్రవంతి నెం: 14లో ఇచ్చిన
"తల్లిలాంటి వదినపై చేయిచేసుకోవడానికి నీకు మనసెలా ఒప్పిందిరా మూర్ఖుడా!" అన్న అక్క మాటలతో. ఆలోచిస్తూన్న మధు ఈ లోకంలోకి వచ్చాడు.
వాక్యం ఆధారంగా రాసిన కథలు.

మధుకు తన గదిలో టేబుల్ మీద ఉన్న వదిన ఫొటో క్రింద ఉన్న చీటీ కనిపించింది.

స్వయంగా చెప్పలేక కాగితం మీద రాసిన భావాలూ. ఇన్నాళ్ళూ ఆమెపడ్డ మానసిక వ్యధ చదివి భోరునఏడ్చాడు మధు. తన తల్లిని తన నుంచి వేరుచేసిన తన ఆకారాన్ని అసహ్యించుకుంటూ. *

—ఇల్ల మురళీధర్

## 'అమృత హస్తం'

అది రాయలసీమలోని ఓ కుగ్రామం.

ఆ వూరి పొలిమేరల్లో 'జాతర' జరుగుతోంది మూడేళ్ళకోసారి జరిగే ఆ జాతరలో, చుట్టుపక్క లున్న దాదాపు యాభై గ్రామాలు పాల్గొంటున్నాయి. అలంకరించిన 'ఎడ్ల బండ్లు', 'తప్పెట గూళ్ళు, కోలాటాలు, చెక్కభజనలు' వగైరాలతో ఎంతో అట్టహాసంగా వుంది.

ఆ జాతరకో ప్రత్యేకత వుంది. గుప్పిట నిండుగా కర్పూరం పట్టుకొని జాతర సందర్భంగా రగిలించిన అగ్నిగుండం దగ్గరకు వెళతారు భక్తులు. అక్కడున్న 'పోలేరమ్మ పూజారి' గుండంలోని నిప్పుతో వారి చేతిలోని కర్పూరాన్ని వెలిగిస్తాడు. పూనక మొచ్చినట్లు ఊగిపోతూ, పొలికేకలు పెడుతూ ఇతర భక్తులు చుట్టుముట్టగా, చేతిలోని కర్పూరం పూర్తిగా కాలిపోయినంతవరకూ కదలకుండా నిలుచుంటారు. కాలిన గాయానికి పసుపు కుంకుమలు వేసి కట్టుకడతాడు పూజారి, ఆ గాయం నయమయ్యేలోగా కోరుకున్న కోరికలు తప్పక తీరతాయని ప్రజల నమ్మకం.

ఈ దురాచారాన్ని రూపుమాపాలని నిశ్చయించుకున్నాడు మధు. 'ముందు జాగ్రత్తగా టౌన్‌నుండి 'యస్సయ్'గారికి ఈ విషయం తెలియజేసి రహస్యంగా 'మఫ్టీ' బందోబస్తు ఏర్పాటు చేయించాడు. యస్సయ్‌గారు తన సిబ్బందితోసహా ఆ గుడిసెలో, యువజనసంఘ సభ్యులతోసహా 'రెడీ'గా వున్నారు.

అగ్నిగుండం చుట్టూ జనం గుమికూడి ఉన్నారు. ఎర్రటి ముసుగు కప్పుకొని, అరచేతి నిండుగా కర్పూరం పట్టుకొని వరసగా గుండం వద్దకెళ్తున్నారు భక్తులు. పూజారి కర్పూరానికి నిప్పు పెట్టగానే ఓ పక్కగా నిలబడుతున్నారు. ఇతర భక్తులు వారిచుట్టూ మూగి పూనకం వచ్చిన వాళ్ళలా చిందులు తొక్కుతూ 'పొలో.... పొలి!' అంటూ కేకలు పెడుతున్నారు. భీభత్సంగా వుందా వాతావరణం.

'ఆగండి!' గర్జించాడు యస్సయ్. ఆలా కర్పూరాన్ని చేతుల్లో కాల్చటం చట్టరీత్యా నేరం. కాదని ఎవరైనా ఆలాచేస్తే అరెస్టు చేస్తాను బెదిరించాడు.

'ఇది మా ఆచారం! ఇలా చెయ్యకుంటే ఆమ్మోరికి కోపమొచ్చి అన్ని వూళ్ళనీ స్మశానం చేస్తుంది'.... అంటూ జాతర పెద్దల్ని వుసిగొలిపాడు పూజారి.

'యస్సయ్‌గారూ! దయచేసి మా ఆచారాలకి అడ్డురాకండి. మిమ్మల్నిక్కడికి తీసుకొచ్చిందెవరో మాకు తెలుసు. ఆ కుర్రకుంకల సంగతి తర్వాత చూస్తాం! ఊఁ! కానీవయ్యా పూజారీ' ఊగిపోయారు జాతర పెద్దలు.

'మీరు మమ్మల్ని ఏం చేసినా సరే! ఈ దారుణాన్ని ఆపి తీరుతాం!' రొమ్ము విరిచి ముందుకొచ్చాడు మధు. ఫలితం కనిపించకపోయేసరికి యస్సయ్ విజిల్ వూదాడు. 'యూనిఫాం'లో వున్న పోలీసులు సడన్‌గా ముందుకొచ్చారు. పూజారి కార్యక్రమాన్ని తిరిగి మొదలెట్టాడు. ఓ భక్తురాలి చేతిలోని కర్పూరాన్ని వెలిగించబోతుండగా మధు ముందుకు వురికి పూజారిని పక్కకులాగాడు. ఇంతలో ఆమె తన చేతిలోని కర్పూరాన్ని తానే వెలిగించుకోబోయింది.

'ఆగమ్మా.... అంటించుకోకు.... దయచేసి కిందపడెయ్!' కంగారుగా అరిచాడు. అయినా ఆమె వినిపించుకోలేదు. ఇహ ఆలోచించలేదు మధు. ఆమె చెంప 'ఛెళ్' మనిపించాడు. విసురుగా కింద పడిందామె. చేతిలోని కర్పూరం ఎగిరి దూరంగా పడింది. ఆమె కప్పుకున్న 'ఎర్రటి' ముసుగు తొలగిపోయింది. లేవదీయడానికి వెళ్ళిన మధు ఆమెని దగ్గరగా చూసి అదిరిపడ్డాడు.

ఆమె.... ఎవరోకాదు.... మధు వదినగారు.

ఆమె లేచి నిలబడింది తలొంచుకొని. 'మధు వాళ్ళ వదిన' అంటూ చుట్టూవున్న జనంలో నుండి గుసగుసలు మొదలయ్యాయి. మధుకు తల కొట్టేసినంత అవమానంగా వుంది.

'బిన్నీ' అని ఒకతన్ని పిలిచి వదిన్ని ఇంట్లో దింపిరా! అంటూ ఇద్దరు యువకుల్ని తోడుగావుంచి బండిలో ఎక్కించాడు. ఇద్దరు గ్రామపెద్దల్ని అరెస్టుచేసి, అక్కడి పరిస్థితి నంతా చక్కదిద్దారు యస్సయ్‌గారు. తర్వాత ఇంటికెళ్లాడు మూర్తి.

ఇల్లంతా బోరాసిగా ఉంది. ఓ గదిలో.... పిల్లల్ని సందిట్లోకితీసుకొని మౌనంగా రోదిస్తోంది వదిన. ఆమె ఎదుటికిరావటానికి ముఖం చెల్లలేదు మధుకి. తన గదిలో ఆలోచిస్తూ కూర్చుండిపోయాడు.

"తల్లిలాంటి వదినపై చేయిచేసుకోవడానికి నీకు మనసెలా ఒప్పిందిరా మూర్ఖుడా!" అన్న అక్కమాటల్లో ఆలోచిస్తున్న మధు ఈ లోకంలోకి వచ్చాడు. ఎదురుగా అక్కయ్య రౌద్రమూర్తిలా నిలబడి వుంది.

వదిన అలా మూర్ఖంగా చేతులు కాల్చుకుంటూంటే ఆపటం తప్పా?" అడిగాడు. 'అంతేరా నువ్వు ఆలోచించగలిగేది. ఆమె ఎవరికోసం అలా చేసిందో తెలుసా?....మనకోసం....! మనిద్దరికోసంరా'

'మనకోసమా?' ఆశ్చర్యపోయాడు మధు.

'అవును. అమ్మా నాన్నల ప్రేమ తెలియని మనకు అన్నీ తానే అయి పెంచింది మనిద్దర్నీ. తన భర్తపోయినా అధైర్యపడకుండా నిన్ను చదివించింది. నాకు త్వరగా పెళ్ళికావాలని, నీకు మంచి ఉద్యోగం రావాలనీ మొక్కుకుని అలా చేసిందామె. ఆమెకి చదువులేకపోవచ్చు.... మన పట్ల మమకారం వుందిరా, ఏడుస్తోంది మధు అక్కయ్య.

నిశ్చేష్టుడయ్యాడు మధు.

తన కోసమేనా వదిన అంతటి పనికి సిద్ధపడింది? అలాంటి దేవతపైనా తానుచేయి చేసుకున్నది కానీ....ఆ సమయంలో తాను అడ్డుపడకుంటే?.... వదిన చేతులు కాల్చుకునివుంటే? తాను భరించగలడా? నో. కానీ...., ఏమైనా, తల్లికంటే ఎక్కువైన వదినపై చేయిచేసుకోవటం...." ఆలోచిస్తున్నకొద్దీ మధుకు దుఃఖం పెల్లుబుకుతోంది. ఒక్క ఉదుటునలేచి వదిన వున్న గదిలోకెళ్ళి ఆమె పాదాలపై వాలిపోయాడు.

"అమ్మా....నన్ను క్షమించమ్మా! మీకు ఏ చిన్న బాధకలిగినా, నా మనసు తల్లడిల్లిపోతుందమ్మా. అందుకే....స్వర్శలో చల్లదనాన్ని కురిపించే మీ చేతిని కాలిన గాయాలతో చూడలేక....ఆలా చేశానమ్మా" వదిన కాళ్ళపై తల వాల్చి పసిపిల్లవాడిలా ఏడుస్తున్న మధు తలని ప్రేమగా, ఆప్యాయంగా నిమిరిందా అమృతమూర్తి. *

– పవన్-కార్టూనిస్ట్
(కడప)

### ఓ కథ రాయండి

ఈ క్రింద ఇచ్చిన వాక్యాన్ని కథలో ఎక్కడయినా ఉపయోగించి అచ్చులో అరపేజీ మించకుండా ఓ కథని రాసి వెంటనే పంపండి. ప్రచురణార్హమైన కథా రచయితలకి పాతిక రూపాయలు పారితోషికం పంపబడుతుంది.

"అచ్చం నాలాగే ఉన్నాడా? నో! ఇది అసంభవం." ఆ హాలు అదిరేలా అరిచాడు ప్రశాంత్ కోపంగా.